# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

ఆదివారం | 13 జూలై 2025 | 12 పేజీలు




3

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని

## గ్రామస్థుల ధర్నా, రాస్తారోకో





- బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం
- మంత్రులు కొండా సురేఖ, వివేక్
- ట్రిపుల్ ఐటీని అభివృద్ధి చేస్తాం
- రూ.40 లక్షలు మంజూరు.. ఇతర అవసరాలకు ఒక కోటి..
- దసరా వరకు పనులు ప్రారంభించక పోతే నిరాహార దీక్ష
- ముధోల్ ఎమ్మెల్యే రామరావుపటేల్
- టీటీడీ అతిథి గృహం, అడ్మినిస్ట్రేషన్ భవనాలను ప్రారంభించిన మంత్రులు





11

## రెండు రోజుల్లో బాసర ఆలయ

# మాస్టర్ ప్లాన్ ఆమోదం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

త్రిశక్తులు వెలసిన పవిత్ర బాసర క్షేత్రాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తెలి పారు. శనివారం బాసరలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి, బాసర సరస్వతి అమ్మవారి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర చేరుకున్న మంత్రులకు ట్రిపుల్ ఐటీ హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం బాసర శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులకు ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగత పలికి అనంతరం తీర్థ ప్రసాదాలు అం దజేసి, ఘనంగా సత్కరించారు. టిటిడి ఆధ్వర్యంలో రూ.9 .30 కోట్ల వ్యయంతో మరమ్మత్తులు, నిర్మించిన 100 గదుల ధార్మిక వసతి గృహాలను మంత్రులు కొండా సురేఖ, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సంయు క్తంగా ప్రారంభించారు. రూ.3.48 కోట్లతో నిర్మిం చిన కార్యనిర్వాహణ అధికారి (ఈవో) కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు.

గాంధీ భవన్‌లో ప్రజల అర్జీలను స్వీకరించిన

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



7లో

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో భాగంగా శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను త్వరగా పరిష్కరించేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన పేర్కొన్నారు.

అభివృద్ధే

## ప్రధాన ఎజెండా

- నేడు మంచిర్యాల జిల్లాలో ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రుల పర్యటన
- రూ.200 కోట్లపైచిలుకు పనులకు శంకుస్థాపన
- ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే ప్రేంసాగర్, కలెక్టర్



12

కాంగ్రెస్ పార్టీ జెండా

## మోసిన వారికే పదవులు

- చిత్తశుద్ధితో పని చేస్తే పదవులు సాధ్యమే
- పార్టీ అభివృద్ధికి పాటుపడాలి
- 40శాతం రిజర్వేషన్లతో బీసీలకు మంచి రోజులు
- కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సమావేశంలో రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి అనిల్‌కుమార్ యాదవ్

కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికే పదవులు వస్తాయని రాజ్యసభ సభ్యుడు, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జెండా మోసిన ప్రతి ఒక్కరికీ జిల్లా కమిటీలో అవకాశం వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప పార్టీ కాంగ్రెస్ అన్నారు. రిజర్వేషన్లను వినియోగించుకోవాలని సూచించారు.

బ్లాక్‌మెయిల్ చేస్తున్న

## ముఠా గుట్టురట్టు



వివరాలు 12లో

- పశువుల రవాణాలో బ్లాక్ మెయిలింగ్ దందా
- 11 మందిపై కేసు నమోదు
- నలుగురి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు
- మహారాష్ట్ర పోలీసు కానిస్టేబుల్ కీలక పాత్ర
- కీలక నిందితులు పరారీ...
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్

నేడు దుర్గాదేవి (క్వారీ) జాతర





# నేడు మంచిర్యాల జిల్లాకు డిప్యూటీ సీఎంమల్లు భట్టి విక్రమార్క

- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు
- హాజరు కానున్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, మంత్రి దామోర రాజనర్సింహ తదితరులు..
- లక్షేట్టిపేట మండలంలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం



**మంచిర్యాల, జూలై 12 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆబ్కారీ-మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి-జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ల పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్ తో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు పర్యటించనున్నారని, అధికారులు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 13వ తేదీన 11.10 గంటలకు లక్షేట్టిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారని, మధ్యాహ్నం 12॥లకు అధికారులు, అనధికారులతో సమావేశమై 12.10॥లకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి భోజనం చేస్తారని, మధ్యాహ్నం 2 గం?లకు దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ ప్రాజెక్టు (పైలెట్ ప్రాజెక్టు)కు శంఖుస్థాపన చేసి, బహిరంగ సభలో పాల్గొంటారని 3.15 గంటలకు హాజీపూర్ మండలం గుడిపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శిస్తారని తెలిపారు. సాయంత్రం 4 గం?లకు హాజీపూర్ మండలం వేంపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్ శంఖుస్థాపన చేసి ప్రజలతో మాట్లాడతారని తెలిపారు. 4.15 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మాత శిశు కేంద్రాన్ని సందర్శిస్తారని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రముఖుల బందోబస్తు ఏర్పాట్లు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యక్రమాలను పర్యవేక్షించాలని, జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రహదారులు, గ్రామీణ రహదారుల మరమ్మత్తులు, రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో ప్రధాన రహదారుల అభివృద్ధి, వేదిక, మైక్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. టి.జి.ఎం.ఐ.డి.సి. ఆధ్వర్యంలో నిర్మాణ పనుల పర్యవేక్షణ, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, టి.జి.ఐ.ఐ.సి. జోన్ మేనేజర్ పరిశ్రమల సమన్వయం, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, శంకుస్థాపన సంబంధిత ఏర్పాట్లు, హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల తహసిల్దార్లు బృందంగా పని చేసి వాహనాల పార్కింగ్ స్థలంలో ఇబ్బందులు లేకుండా చూడాలని, ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు 15 నుండి 30 వరకు నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, అగ్ని నిరోధకాలు, ఫైర్ ఇంజన్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆబ్కారీ -మద్య నిషేధ శాఖ ఆధ్వర్యంలో నిబంధనలను అమలు చేయాలని, పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది నిర్ణయించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, 2 అంబులెన్సులను కార్యక్రమం వద్ద అందుబాటులో ఉంచాలని, కార్డియాలజీ నిపుణునితో కూడిన ఒక అంబులెన్స్‌ను కాన్వాయ్‌లో ఉంచాలని, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వలను అందుబాటులో ఉంచాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులను కార్యక్రమంలో భాగస్వామ్యులను చేయాలని, వారికి అవసరమైన భోజన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా, లైట్ల నిర్వహణ, రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రముఖుల వాహనాల ఏర్పాటు, ట్రాఫిక్ రూట్ మ్యాప్ రూపొందించాలని తెలిపారు. అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ఆరోపణలన్నీ సత్య దూరం

### బుగ్గ దేవాలయం పూజారి వేణుగోపాల శాస్త్రి

**బెల్లంపల్లి, జూలై 12 (ప్రభాత సమాచారం)**
తనపై వచ్చిన ఆరోపణలు అన్నీ సత్య దూరమని బెల్లంపల్లి బుగ్గ దేవాలయం పూజారి శ్రీ రాంభట్ల వేణుగోపాల శాస్త్రి స్పష్టం చేశారు. బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 30 ఏళ్లుగా పనిచేస్తున్న తాను ఏ తప్పు చేయలేదని పేర్కొన్నారు. తన ఉద్యోగానికి విఘాతం కలిగించే ఉద్దేశంతో కొందరు నిందలు వేస్తున్నారన్నారు. తప్పుడు ఆరోపణలతో తీవ్ర మనస్థాపానికి గురైనట్లు వాపోయారు. బుగ్గ దేవాలయంలో తాను పూజారిగా పనిచేయడం ఇష్టం లేనివారు ఉద్దేశపూర్వకంగా కుతంత్రాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు, ఫిర్యాదులతో గతంలో కూడా తనను అక్రమంగా సస్పెండ్ చేపించారని పేర్కొన్నారు. తనపై చేసిన ఆరోపణలు బుట్ట దాఖలు కావడంతోనే తన సస్పెండ్ ను రద్దు చేశారన్నారు. మళ్లీ తనపై సరికొత్త నిందలతో ఉద్యోగాన్ని తొలగించేందుకు కుట్ర జరుగుతున్నాయని విమర్శించారు. అందులో భాగంగానే ఈ మధ్యకాలంలో తనపై అసత్య ఆరోపణలతో ఫిర్యాదులు చేస్తున్నారని తెలిపారు. నిజనిజాలు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు తెలుసునని పేర్కొన్నారు. బుగ్గ దేవాలయంలో స్వీపర్ గా పనిచేస్తున్న పోషమ్మ పూజారి శ్రీరాంభట్ల వేణుగోపాల శాస్త్రి పై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అబద్ధమని ఖండించారు. పూజారి ఏ తప్పు ఎరగడని తెలిపారు. గిట్టని వారు తమ ఉద్యోగాలను తొలగించేందుకు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

# వాగు దాటాలంటే ప్రాణాలకు తెగించాల్సిందే



### వంతెనను లేక అవస్థలు పడుతున్న ఆదివాసీలు



**నార్నూర్, జూలై 12 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలం వస్తే చాలు వంతెనలేని ఆదివాసుల గ్రామాలు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండవలసిన పరిస్థితి నెలకొంటుంది. స్వతంత్రం వచ్చి 76 ఏళ్లు గడుస్తున్న గిరిజన గ్రామాలకు కనీస రోడ్లు , వంతెనను లేక అవస్థలు పడుతున్న పట్టించుకునే నాథులే కరువయ్యారు. గ్రామాలకు రోడ్లు వంతెనలు నిర్మించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు వాపోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న తమ గ్రామాల సమస్యలు తీర్చడం లేదంటూ మొరపెట్టుకుంటున్నారు, వర్షాలు కురిసేటప్పుడు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండవలసి వస్తుందన్నారు. ఓట్ల కోసం అది చేస్తాం.. ఇది చేస్తాం అని చెప్పేవాళ్లు గెలిచాక తమ గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదని వాపోతున్నారు. గతంలో కూడా వంతెనలు నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు పంపించిన కాగితాలకి పరిమితమవుతు న్నాయి. అత్యవసర పరిస్థితులలో తమ గ్రామాలకు కనీసం ఆంబులెన్స్ రాని పరిస్థితి ఏర్పడింది. గ్రామాలకు వైద్య సేవలు అందించాలన్న వైద్యాధికారులు వాగులు దాటవలసి వస్తుందని, తాము ఇతర గ్రామాలకు వెళ్లాలన్న వరద నీరు తగ్గేవరకు నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నార్నూర్ మండలంలోని బారిక్ రావు గూడ,చిత్తగూడ,దనుగూడ, గాదిగూడ మండలంలోని మారుగూడ, కునికసా, పూనా గూడ,కుండి తో పాటు పలు గ్రామాలకు వంతెన, రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలకు రోడ్లు, వంతెనలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఓపెన్ విద్యను సద్వినియోగం చేసుకోవాలి

**మంచిర్యాల, జూలై 12 (ప్రభాత సమాచారం)**
టాస్ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ఓపెన్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ అవకాశాలను అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శని వారం తన ఛాంబర్ లో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, టాస్ రాష్ట్ర ప్రతినిధి వెంకటయ్యలతో కలిసి ఓపెన్ పది, ఇంటర్మీడియట్ సంబంధిత కరపత్రాలు, గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వివిధ కారణాల చేత చదువును మధ్యలో ఆపేసిన వారు, వయసు ఎక్కువ అయినవారు ఈ ఓపెన్ తరగతుల ద్వారా విద్యను అభ్యసించవచ్చని, అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో



టాస్ జిల్లా సమన్వయకర్త అశోక్, డి.ఆర్.పి. సుమన్, ఎడ్యుకేట్ గర్ల్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అహ్మద్ పాల్గొన్నారు.

# రమేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

**ఖానాపూర్, జూలై 12 (ప్రభాత సమాచారం)**
హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్‌ను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. ఆయనతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచనలు చేశారు.



### శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని

# గ్రామస్థుల ధర్నా,రాస్తారోకో



**కుభీర్, జూలై 12 (ప్రభాత సమాచారం)**
స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ బాకోట్ గ్రామస్తులు రోడ్డెక్కారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని బాకోట్ గ్రామంలో స్మశాన వాటిక లేకపోవడం చేత గ్రామంలో ఎవరైనా కాలం చేస్తే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎంతో కాలంగా నడుస్తూ వస్తున్న సౌనా గ్రామ సమీపంలోని స్మశాన వాటికలోనే బాకోట్ గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించేవారు. ఇదిలా ఉండగా సౌనా గ్రామాన్ని గత ప్రభుత్వం గ్రామపంచాయతీ చేసింది. దీంతో సౌనా గ్రామస్తులు బాకోట్ గ్రామంలో మృతి చెందిన వారి శవాలను తమ స్మశాన వాటికలోకి తేవద్దని అడ్డుకుంటున్నారు. దీంతో వ్యవసాయ భూములు కలిగిన వారు తమ తమ భూముల్లో అంత్యక్రియలు నిర్వహిస్తుండగా భూములు లేని నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఎవరైనా మృతిచెందితే వారి అంత్యక్రియలు జరిపేందుకు లేని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సమస్య పరిష్కరించుకోవాలని బాకోట్ గ్రామస్తులు శనివారం కుభీర్ భైంసా ప్రధాన రహదారిపై ధర్నా చేస్తూ రెండు గంటల పాటు ఆందోళన చేపట్టారు. రహదారి పొడుగునా వాహనాలు ఆగిపోయి ఇబ్బందులు ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. విషయం తెలుసుకున్న కుభీర్ పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించారు. రెండవ శనివారం కావున ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉందని సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగంలో స్మశాన వాటిక కోసం గ్రామస్తులు అర్జిని సమర్పించాలని సూచించారు. దీంతో గ్రామస్తులు ఆందోళనను విరమించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమస్యను తీవ్రంగా పరిగణించి బాకోట్ల స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.



# అర్హతకి మించి వైద్యం చేసిన ఆర్ఎంపీ.. క్లినిక్ సీజ్





### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

**బోథ్, ఆదిలాబాద్, జూలై 12 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు, శనివారం బోథ్ మండలంలోని పొచ్చర గ్రామ సబ్‌సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌సెంటర్‌లో రికార్డులను పరిశీలించిన తరువాత, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన కచ్చితంగా పాటించాలి, అన్ని రకాల రికార్డులను సక్రమంగా నిర్వహించాలి, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి అని అన్నారు. అలాగే ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని ఆదేశించారు. తరువాత గ్రామ ప్రజలతో మాట్లాడి మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల నివారణ పై వివరంగా తెలిపారు. ప్రజలు ప్రభుత్వ దవాఖానలను వినియోగించుకోవాలి, అర్హత కలిగిన వైద్యుల వద్ద మాత్రమే వైద్యం పొందాలని సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా, గ్రామంలో అనధికారంగా పనిచేస్తున్న ఓ ఆర్.ఎం.పీ క్లినిక్‌ను సీజ్ చేశారు. అనధికార వైద్యులు ఎక్కువగా నొప్పి ఇంజెక్షన్లు, స్టెరాయిడ్లు, యాంటీబయాటిక్స్ వంటి మందులు వినియోగించడం వల్ల కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు కలుగుతాయని అధికారులు తెలిపారు. ఆర్.ఎం.పీలకు కేవలం ప్రాథమిక వైద్యం (ఫస్ట్‌ఎయిడ్) మాత్రమే అనుమతించబడిందని, దీనికి మించి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. "మీ ఆరోగ్యం మీ బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోండి. అర్హత కలిగిన వైద్యుల వద్ద మాత్రమే చికిత్స తీసుకుని ఆరోగ్యంగా ఉండండి" అని అధికారులు ప్రజలకు సూచించారు. తనిఖీల్లో మలేరియా నివారణ అధికారి డాక్టర్ ఎం. శ్రీధర్, స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిలో ఇసుక క్వారీని ఏర్పాటు చేయాలి

**చెన్నూర్, జూలై 12 (ప్రభాత సమాచారం)**
చెన్నూర్ పట్టణ ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం పట్టణ సమీపంలోని గోదావరిలో ఇసుక క్వారీని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ డిమాండ్ చేశారు. గోదావరిలో ఇసుక క్వారీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ట్రాక్టర్ల యజమానులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి సమ్మెను పరిష్కరించాలని, లేదా మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడి నుండి నిత్యం వందలాది లారీల్లో హైదరాబాద్ లాంటి దూరప్రాంతాలకు గోదావరి నుండి ఇసుక తరలిపోతుంటే, స్థానికులు మాత్రం సమీపంలోని గోదావరి ఇసుకను ఉపయోగించు కోలేని పరిస్థితి ఉందని వాపోయారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మోతే తిరుపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నవాజ్, కోటపల్లి మాజీ వైస్ ఎంపీపీ వాల శ్రీనివాస రావు, మాజీ సర్పంచ్ సాధన బోయిన కృష్ణ, మాజీ కౌన్సిలర్లు రేవెల్లి మహేష్, జగన్నాధుల శ్రీనివాస్, కోటపల్లి సింగల్ విండో చైర్మన్ సాంబ గౌడ్, రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ రత్న సమ్మిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మేడ సురేష్ రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, అయిత సురేష్ రెడ్డి, నయాబ్, ఆసం పెల్లి సంపత్, భోగే భారతి, ముత్యాల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్‌నెస్ లేని వాహనాలతో ప్రమాదాలు

**మంచిర్యాల, జూలై 12 (ప్రభాత సమాచారం)**
విద్యాసంస్థల్లో నడుస్తున్న ఫిట్‌నెస్ లేని బస్సులు, ఇతర వాహనాలను సీజ్ చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఎలాంటి రక్షణ లేకుండా ప్రవేట్, కార్పొరేట్ యాజమాన్యాలు విద్యార్థులను లెక్కకు మించి తరలిస్తూ ప్రమాదాలను గురి చేస్తున్నారని ఆరోపించారు ఈ మేరకు శనివారం ఆర్టీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.



### 42 శాతం రిజర్వేషన్లతో

## బీసీ సంఘం సంబరాలు

**మందమర్రి, జూలై 12 (ప్రభాత సమాచారం)**
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం కేకే కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయడం హర్షణీయమన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం బీసీల విజయం అని ఆయన స్పష్టం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల




శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల ఫలితమే 42 శాతం రిజర్వేషన్లు సాధించడం జరిగిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేస్తూ ఎన్నికలు నిర్వహిం చడం బీసీలకు గర్వకారణ మన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ ప్రధాన కార్యదర్శి సతీష్, కోశాధికారి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల రావు, రాజు, శేఖర్, వాయిస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, కార్యదర్శి నర్సోజి, సంపత్‌లు పాల్గొన్నారు.

## పేరెంట్స్ సహకరించి మీ పిల్లలకు జీవితానికి బంగారు బాట వేయండి

**లక్సెట్టిపేట, జూలై 12 (ప్రభాత సమాచారం)**
పిల్లల తల్లి దండ్రులు మాకు సహకరించి మీ పిల్లలకు భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ రమ కల్యాణి అన్నారు శనివారం పాఠశాలలో పేరెంట్స్ నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈ ఎన్నికలో అధ్యక్షులు సాతరాజి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ఏ. సరితా ప్రధాన కార్యదర్శి ఎల్ తిరుపతి సహాయ కార్యదర్శి ఏ. మురళి కోశాధికారిగా ఒరగంటి సత్యనారాయణ సలహదారులు లింగయ్య తిరుపతి పోచమల్లు చెంద్రయ్య గీత జ్ఞానేశ్వరి అఖిల రాజమని కల్యాణి నరేష్ లు ఎన్నికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గతంలో ఉన్న పేరెంట్స్ కమిటీ చేసిన సేవలను కొనియాడారు ఇప్పటినుండి మీరు మాతో సహకరించి మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరలు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పట్టా భూమిలో సాగు చేసిన పత్తి పంటను ధ్వంసం చేశారు



**బెల్లంపల్లి, జూలై 12 (ప్రభాత సమాచారం)** అటవీ శాఖ అధికారులు పట్టా భూమిలో సాగు చేసిన పత్తి పంటను ధ్వంసం చేసి రూ.2 లక్షల వరకు తమకు పంట నష్టం చేశారని బాధిత రైతు కాసిపాక రాజం ఆరోపించారు. శనివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో తన గోడును వెల్లబుచ్చారు. నెన్నెల మండల కేంద్రం లోని సర్వే నెంబర్ 671 లో తన బావమరిది చిప్పకుర్తి మల్లేష్ కు 4 ఎకరాలు,తన మామ చిప్పకుర్తి రాజపోచంకు 4 ఎకరాల లావని పట్టా భూమి ని1987లో గత ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఈ భూమిని వారి కూతురు అయినా తన భార్య కాసిపాక రాజుకు 2015 లో గిఫ్ట్ కింద రాసి ఇచ్చారని తెలిపారు. ఈ భూమిని గతపదేళ్లుగా సాగుచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కుషనపల్లి రేంజ్ అధికారి దయాకర్, డిప్యూటీ రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ, బీట్ అధికారులు తొంగల గోపి, మహేష్ లు దౌర్జన్యంగా తమ భూమివద్దకు ఈనెల 10న సాగు చేసిన పత్తి పంటను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు. అక్కడి ఉన్న విద్యుత్ మోటార్లు, పైపులను తీసుకువెళ్లారని ఆయన ఆరోపించారు. ఎందుకు ఇలా చేస్తున్నారని అడిగితే ఇదంతా అటవీ శాఖ భూమిని, లేకుంటే ఐదు రూ.5 లక్షలు ఇస్తే భూమిని వదిలేస్తామని బహాటంగానే ముడుపులు అడిగారని వెల్లడించారు. అంతటితో కాకుండా తనపై తప్పుడు కేసు పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు కొలతలు



**దండేపల్లి, జూలై 12 (ప్రభాత సమాచారం)** మండలంలోని తాళ్లపేటలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మంజూరైన ఇంటి నిర్మాణ పనులను శనివారం హౌసింగ్ ఏఈ ఇలియాస్ పరిశీలించారు. బేస్ మెంట్ లెవెల్‌లో పూర్తి చేసిన లబ్దిదారుడు దుర్గం రజిత రవీందర్ ఇంటి నిర్మాణాన్ని మెజర్మెంట్(కొలతలు) చేసి, మొదటి విడత బేస్‌మెంట్ లెవల్ బిల్ లక్ష రూపాయలు మంజూరు కోసం రికార్డు చేశారు. హౌసింగ్ ఏఈ వెంట పంచాయతీ కార్యదర్శి సతన్న, కారోబార్ శ్రీనివాస్, తాళ్లపేట మాజీ ఎంపీటీసీ కంది సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ అడాయి కాంతారావు తదితరులు ఉన్నారు.

## ర్యాగింగ్ చేస్తే చర్యలు తప్పవు



**ఖానాపూర్, జూలై 12 (ప్రభాత సమాచారం)** కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులను ర్యాగింగ్ పేరుతో వేధించవద్దని ఖానాపూర్ ఎస్ ఐ రాహుల్ గైక్వాడ్ అన్నారు. ఎవరైనా ర్యాగింగ్ చేస్తే వారిపై కేసులు నమోదు చేయబడతాయని అన్నారు. ర్యాగింగ్ చేసి విలువైన జీవితంను నాశనం చేసుకోవద్దని అన్నారు. ర్యాగింగ్ మహమ్మారి ని తరిమికొట్టడంలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని అన్నారు. గతంలో ర్యాగింగ్ విచ్చలవిడిగా ఉండేదని, గత పది సంవత్సరాల నుండి ర్యాగింగ్ తగ్గిందని గుర్తు చేసినారు. ర్యాగింగ్ వలన ఎంతో మంది విద్యార్థులు చదువుకు దూరమైనారన్నారు. కొత్తగా చేరిన ప్రతి విద్యార్థిని తమ సోదరుడితో సమానంగా భావించి, కలిసిమెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యం, అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత..
## ఒకరి పై కేసు నమోదు

**వేమనపల్లి, జూలై 12 (ప్రభాత సమాచారం)** వేమనపల్లి మండల కేంద్రానికి గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తి నుండి 100 లీటర్ల స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ తెలిపారు. నెన్నెల మండలం లంబాడి తండా నుంచి ధారవత్ రవి 100 లీటర్ల గుడుంబా ప్యాకెట్లను బైక్ తీసుకు వస్తున్నారని సమాచారంతో పోలీసులు నాగారం అటవీ ప్రాంతంలో వాహనాన్ని తనిఖీ చేయగా అతని వద్ద సుమారు 100 లీటర్ల గుడుంబా పాకెట్ల రూపంలో సంచులలో ఉండటంతో గుడుంబా, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని, అతని పై కేసు నమోదు చేశామని తెలిపారు. గుడుంబా రహిత మండలంగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని మండలంలో ఎవరైనా గుడుంబా తయారు చేసిన, అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



## రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్‌కు సన్మానం



**బెల్లంపల్లి, జూలై 12 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి నియోజవర్గానికి తొలిసారిగా వచ్చిన ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ను ఎమ్మెల్యే ఎమ్మెల్యే గడ్డం వినోద్ సన్మానించారు. క్యాంపు ఆఫీస్లో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జ్ అనిల్ కుమార్ యాదవ్ తొలిసారిగా పాల్గొన్నారు. మొదటిసారి వచ్చిన ఆయనకు ఆత్మీయంగా స్వాగతం పలికారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ సమావేశం అయ్యారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్, కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి జిల్లా ఇన్చార్జి అనిల్ కుమార్ యాదవ్ ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి. సీనియర్ నాయకుడు ముని మంద రమేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యులు కర్కూరి రాంచందర్, కాంగ్రెస్ పార్టీ తండూరు మండల అధ్యక్షులు ఎండీ ఈసన, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి కల్పననే ధ్యేయం

**ఖానాపూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ - మెగా జాబ్ మేళాకు భారీ స్పందన**



**ఖానాపూర్, జూలై 12 (ప్రభాత సమాచారం)** ఖానాపూర్ నియోజకవర్గ యువతకు భారీ ఎత్తున ఉపాధి కల్పించడమే తన ధ్యేయమని, అందుకోసం కంకణం కట్టుకొని జాబ్ మేళాలు నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నానని, బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. శనివారం ఖానాపూర్ పట్టణం ఏఎంకే ఫంక్షన్ హాల్ లో జాబ్ మేళా నిర్వహించారు. దీనికి నియోజకవర్గ యువతనే కాకుండా జిల్లా నలుమూలల నుంచి భారీ స్పందన కనిపించింది. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారే ఆరువేల మంది పైచిలుకు ఉండగా మరింత మంది జాబ్ మేళాకు నేరుగా తరలివచ్చారు. దీనికోసం సుమారుగా 67 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, బిఇ, బిటెక్, ఇతర ఫార్మసీ కోర్సులు చేసిన వారు ఈ జాబ్ మేళాలో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. దీంతో నిరుద్యోగ తీవ్రత ఏ స్థాయిలో ఉందో చూచి పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. యువత ఎంతగా నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్నారో పలువురు స్వయంగా వీక్షించారు. ప్రభుత్వాలు స్పందించి నిరుద్యోగులకు అండగా నిలవాలని పలువురు మేధావులు వ్యాఖ్యానించడం అక్కడ కనిపించింది . ఈ కార్యక్రమంలో బోత్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ మాట్లాడుతూ జాబ్ మేళాకు భారీ స్పందన కనిపించడం ఆశ్చర్యమని మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయిన జాన్సన్ నాయక్ నిరాశపడకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో కూడా ఈ జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## కోటపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి బదిలీ

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, జూలై 12 (ప్రభాత సమాచారం)** కోటపల్లి మండల కేంద్రంలో గల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినులపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ. అశోక్ అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణ మేరకు చర్యలలో భాగంగా ఆసిఫాబాద్ బాలుర వసతి గృహానికి తరలించినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికలపై అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడిని పాఠశాల నుండి తొలగించాలని ఆ పాఠశాల 9, 10 తరగతుల విద్యార్థులు నిరసన తెలుపగా దర్యాప్తుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. దర్యాప్తు అధికారులు ఉపాధ్యాయులు, వాచ్‌మెన్, విద్యార్థులతో విచారణ జరుపగా, ప్రధానోపాధ్యాయుడు తమతో ప్రవర్తించే విధానంపై వివరణ ఇచ్చారని, ఉపాధ్యాయులు తమ వివరణలో ప్రధానోపాధ్యాయుడు విద్య విషయంలో కఠినంగా ఉంటారని, విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉంటారని, మహిళా సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలు లేవని తెలుపగా, వాచ్‌మెన్ దుష్ప్రవర్తన గురించి తనకు తెలియదని వివరించినట్లు తెలిపారు. ఒక మహిళా ఉద్యోగి విద్యార్థుల మాదిరిగానే దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. బాలికల వివరణను పరిగణనలోకి తీసుకుని సదరు ప్రధానోపాధ్యాయుడిని వెంటనే మంచిర్యాల జిల్లా నుండి ఆసిఫాబాద్ జిల్లాలోని బాలుర వసతి గృహానికి తరలించడం జరిగిందని, కోటపల్లి పాఠశాలలో పూర్తి అదనపు ప్రధానోపాధ్యాయుడిగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని నియమించడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల కోరిక మేరకు, విద్యార్థుల భద్రత కోసం మహిళా ఉపాధ్యాయురాలిని సంక్షేమ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై నిష్పాక్షికమైన, వివరణాత్మక దర్యాప్తు నిర్వహించడానికి ఒక మహిళా జిల్లా అధికారి, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి- ఆసిఫాబాద్‌ను విచారణ అధికారిగా నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ కొంత మంది స్థానిక నాయకులు తనను డబ్బు కోసం బ్లాక్ మెయిల్ చేశారని, ఇవ్వకపోవడంతో సస్పెన్షన్ చేస్తామని బెదిరించారన్నారు.



# ప్రాచీన ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**తాంసి, జూలై 12 (ప్రభాత సమాచారం)**
బోథ్ నియోజకవర్గంలోని ప్రాచీన ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. తాంసి మండల కేంద్రంలోని శివంబి కేశవ ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.25 లక్షల ప్రొసీడింగ్ కాపీని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మన ప్రాంతంలో ఉన్న పురాతన దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలవే కాదు, సాంస్కృతిక పరంపరను కొనసాగించేవి కూడా. వాటిని అభివృద్ధి చేయడం ద్వారా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెరుగుతుంది, ప్రజల్లో ఐక్యత, సాన్నిహిత్యం మరింత బలపడుతుందన్నారు. అలాగే దేవాలయాల అభివృద్ధి గ్రామీణ పర్యాటకానికి కూడా తోడ్పడుతుందని, దీని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని ప్రధాన ఆలయాలకు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయాల చుట్టూ పారిశుధ్యం, విస్తరణ, సౌకర్యాల కల్పన, ఆవరణలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని, తద్వారా భక్తులకు మరింత సౌకర్యం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానికులు కూడా ఈ ప్రోత్సాహక చర్యల వల్ల ఆనందం వ్యక్తం చేస్తూ, గ్రామంలోని పాత దేవాలయాల రూపురేఖలు మార్చి మరింత ఆకర్షణీయంగా తీర్చిద్దాలని అభిప్రాయపడ్డారు. ఆలయాల్లో ధూప దీప నైవేద్య పథకాల్లో లేకుంటే నమోదు చేసుకునేందుకు తగు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని పలు ఆలయాలకు నిధులు మంజూరు చేయడంతో స్థానిక గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మాజీ సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్, మాజీ ఎంపీటీసీ కొడాల లక్ష్మీ మహేందర్, ఖోడద్ మాజీ సర్పంచ్ ఆనంద్ రావు, నాగరెడ్డి పాల్గొన్నారు.



# నేడు పెద్దమ్మ తల్లి బోనాలు

**మంచిర్యాల, జూలై 12 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల పట్టణంలోని రామ్‌నగర్ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం బోనాల జాతర నిర్వహించనున్నట్లు ముదిరాజ్ మహా సంఘం జిల్లా అధ్యక్షుడు గరిగంటి కొమురయ్య తెలిపారు. ఇందుకు సంబంధించి ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బెల్లంపల్లి రూరల్ సీఐగా

# అనూక్ బాధ్యతల స్వీకరణ

**బెల్లంపల్లి, జూలై 12 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి రూరల్ నూతన సీఐగా సిహెచ్ అనూక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది, పోలీసులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సీఐకి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు.



# చట్ట విరుద్ధంగా పని చేస్తే ఉపేక్షించేది లేదు



## గ్రామంలో కొత్త వ్యక్తుల కనిపిస్తే సమాచారమివ్వాలి

## ఇందారంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు

**జైపూర్, జూలై 12 (ప్రభాత సమాచారం)**
చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసినా వదిలి పెట్టేది లేదని, అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, శాఖాపరమైన చర్యలు తప్పవని జైపూర్ ఏసీపీ ఏ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం జైపూర్ మండలం ఇందారం గ్రామంలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. గ్రామంలో అనుమానాస్పద, కొత్త వ్యక్తులు ఎవరు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామ ప్రజలతో ప్రజలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యపై పోలీస్ లను స్పందిస్తే వారు ఎలా ప్రతిస్పందిస్తున్నారని, భద్రత పరమైన విషయాలపై, పోలీసుల పని తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య తలెత్తితే డయల్ 100కు కాల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

**రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్...**
గ్రామంలోని రౌడీ షీటర్లకు, సస్పెక్ట్ షీట్స్ లకు జైపూర్ ఏసీపీ ఏ వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం వారి ప్రస్తుత పరిస్థితి, జీవన విధానంను అడిగి తెలుసుకున్నారు. ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్ట ప్రకారం ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా జీవించే ప్రజలకు పోలీసులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని, వారికీ సహాయ సహకారం అందిస్తారన్నారు.

**నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు...**
ఇందారం గ్రామంలో నార్కోటిక్ డాగ్‌తో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణా, నిలువ, సరఫరాలపై నిఘా, నియంత్రణలో భాగంగా గ్రామంలోని అనుమానస్పద ప్రాంతాలను, గృహాలను, ఇంటి పరిసరాలను తనిఖీ చేశారు. కార్డన్ సెర్చ్ లో భాగంగా వాహన తనిఖీలు నిర్వహించి 70 ద్విచక్ర వాహనాలు, ఐదు ఆటోలు, ఇతర వాహనాల ఆర్సీ, ఇన్సూరెన్స్ పేపర్లు చెక్ చేసి సరైన వాహన పత్రాలు లేని వాటికి జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ వేణు చందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్ పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు సరఫరా చేసిన వ్యక్తిపై పీడీ యాక్ట్

**ఆసిఫాబాద్, జూలై 12 (ప్రభాత సమాచారం)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేయడంలో ప్రధాన నిందితుడిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గోరంట్ల సురేష్ బాబు పై పిడి యాక్ట్ అమలు చేసినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా ఇంకొల్లు మండల్ భీమవరం కు చెందిన గోరంట్ల సురేష్ బాబు, అను వ్యక్తి నకిలీ విత్తనాలు సరపరా పలు కేసుల్లో కీలకమైన నిందితుడిగా వున్నట్లు ఎస్పీ తెలిపారు. పలు సందర్భాల్లో అసిఫాబాద్ జిల్లాలోని చింతలమానెపల్లి మండలం, బెజ్జూర్ మండలం, సిర్పూర్-టి మండలం మరియు అసిఫాబాద్ మండలలో 2018 నుండి 2025 వరకు పలు కేసులు నమోదు చెసినప్పటికి, మళ్లీ అనతికాలంలోనే నకిలీ విత్తనాలను సరపరా చేస్తూ, అమాయకపు ప్రజలను మోసాలు చేస్తూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి అలవాటు పడిన నిందితుడి వల్ల ప్రజలకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇతని నేరాలు శాశ్వతంగా చెక్ పెట్టడానికి పి.డి యాక్ట్ అమలు చేసి నిందుతుడిని కౌటాల ఇన్స్పెక్టర్ ముత్యం రమేశ్ ఆధ్వర్యంలో హైదరాబాదు చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రజలను మోసాల గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ ఈసందర్భంగా హెచ్చరించారు. జిల్లాలో ఉన్న రౌడి షీటర్స్ పై పాత కేసులలో ఉన్న నెరస్థులపై నిత్యం పోలీస్ నిఘా ఉంటుందని, గతంలో పలు కేసులల్లో నిందుతులగా ఉండి తరచు నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ అమలు చేయడం జరుగుతుందన్నారు.

## భక్తి ప్రపత్తుల మధ్య హాజరత్

# నవాబ్ షా చౌఖండి ఉర్సు

**నిర్మల్, జూలై 12 (ప్రభాత సమాచారం)**
ప్రసిద్ధ హాజరత్ నవాబ్ షా చౌఖండి రహమతుల్లాలై వారి ఉర్సు ఉత్సవాలను భక్తి ప్రపత్తులతో శనివారం రాత్రి నిర్వహించారు. ప్రతి ఏడాది మాదిరి ఈ యేడు కూడా ఉర్సే షరీఫ్ ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సందల్ శోభాయాత్రను చేపట్టి హాజరత్ వారి స్మృతి సమాధిపై సాంప్రదాయ దుస్తులు, పూల మాలలు వేసి నైవేద్యాలను సమర్పించుకున్నారు. ఇందులో దర్గా అధ్యక్షులు ఎంఏ అలీం, ఎం. ఏ. అజీజ్, రిజ్వాన్, రషీద్, షఫీ అహ్మద్, సోఫియాన్‌లు ఉన్నారు.

# పొలాలకు రోడ్డు వేసుకున్న రైతులు



**మందమర్రి, జూలై 12 (ప్రభాత సమాచారం)**
చెన్నూరు మండలంలోని నాగారం గ్రామ రైతులకు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ అండగా నిలిచారు. గ్రామంలోని రైతులందరి పంట భూములు సుమారు 1200 ఎకరాలు గోదావరి ఒడ్డు నుండి గ్రామం వరకు ఉండగా పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మాణం ప్రభుత్వ అధికారులు చేపట్టకపోవడంతో రైతులు చందాలు వేసుకొని రోడ్డు నిర్మాణం పనులు చేపట్టగా విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆదివారం రైతులకు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులందరి పొలాలకు ఒకే రోడ్డు ఉండగా ప్రస్తుత వర్షాకాలంలో బురద మయం ఆయి నడిచేందుకు వీలు లేకుండా పోతుందని, కనీసం పొలాల్లో చల్లే మందు బస్తాలను తీసు కెళ్లేందుకు రైతులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గ్రామం నుండి గోదావరి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టి రైతుల ఇబ్బందులు తీరుస్తానని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ రెండు సార్లు హామీ ఇచ్చిన ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదని ఆయన మండి పడ్డారు. ఎమ్మెల్యే బూటకం హామీలతో మోసపోయామని గ్రహించిన రైతులు రోడ్డు నిర్మాణం కోసం చందాలు వసూలు చేసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పు కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బుర్ర రాజశేఖర్ గౌడ్, నాయకులు సాయి, అన్నల మల్లేష్, సత్యం, శీను, ఆలం బాపు, కుడుదల రాజన్న, దుర్గం రాజబాబు, మంత్రి రామయ్య లు పాల్గొన్నారు.

# బదిలీల షెడ్యూలు వెంటనే ప్రకటించాలి



**కాగజ్‌నగర్, జూలై 12 (ప్రభాత సమాచారం)** ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతల షెడ్యూలు ప్రకటించాలని పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు అన్నారు. స్థానికంగా శనివారం ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, 317 జీవో భాదితులను సొంత జిల్లాలకు బదిలీ చేయాలని చెప్పారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు, ఐటీడీఏ పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్టీలను క్రమబద్ధీకరించాలని కోరారు. పాఠశాలల్లో పని చేస్తున్న స్వచ్ఛ కార్మికుల వేతనాలు చెల్లించాలన్నారు. మధ్నాహ్న భోజనం బిల్లులు నెలనెలా చెల్లించాలని కోరారు. ప్రతీ కాంప్లెక్స్‌కు నాన్ టీచింగ్ స్టాఫ్‌ను జూనియర్ అసిస్టెంట్‌ను కేటాయించాలని గురుకుల పాఠశాలలకు టైం టేబుల్ సవరించాలని, జిల్లాకు రెగ్యులర్ విద్యాశాఖ అధికారి ఉండేల చర్యలు తీసుకోవాని చెప్పారు. ఎంఈవో పోస్టుల పదోన్నతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, ఉప్పుల నరసింహచారి, జిల్లా ఇన్‌చార్జి విద్యా శాఖ అధికారి ఉదయబాబు, హనుమంతు, మోహన్ రావు, తంగడపల్లి రాకేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం : రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్



**మంచిర్యాల, జూలై 12 (ప్రభాత సమాచారం)** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మాట్లాడుతూ... కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్యం అందించేందుకే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కృషి చేస్తున్నారని వివరించారు. దీనిలో భాగంగానే లక్షెట్టిపేటలో ఆసుపత్రి, పాఠశాల, కళాశాలలను నిర్మించిన ఘనత ప్రేమ్ సాగర్ రావు కే దక్కిందన్నారు. అనంతరం డీసీసీ అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ... లక్షెట్టిపేట తో పాటు అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు షీటీం అవగాహన




**కాగజ్‌నగర్, జూలై 12 (ప్రభాత సమాచారం)** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ , ఏఎస్పీ చిత్తరంజన్ పర్యవేక్షణ లో కాగజ్నగర్ శిశుమందిర్ పాఠశాలలో శనివారం కాగజ్ నగర్ షీ టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జ్ ఎఎస్ఐ సునీత మాట్లాడుతూ... విద్యార్థినులు కు ఈవ్ టీజింగ్,సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాల కార్మికులు , గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్స్, మాదకద్రవ్యాల వంటి వాటిపై వివరించారు. మహిళలు విద్యార్థులు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సప్,ఇంస్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు విద్యార్థులు పిల్లలు వేధింపులకు గురి అయినట్లయితే, లేదా ఇతర ఎవరైనా వేధింపులకు గురి అయినట్లు తెలిస్తే, గమనిస్తే పోలీసులకు నేరుగా సంప్రదించాలని కాగజ్ నగర్ షి టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ నాగబాబు, పాఠశాల సిబ్బంది, షీ టీం సభ్యులు బి.రమాదేవి, ఏ.స్వప్న, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి



**జైనూర్, జూలై 12 (ప్రభాత సమాచారం)** జైనూర్: టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా నియమితులై తొలిసారి శనివారం జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆత్రం సుగుణక్కకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్, మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేసేవారికి తప్పకుండా పదవులు వస్తాయని..అందుకు తానే ఉదాహరణ అని తెలిపారు.తనపై ఎంతో నమ్మకంతో అధిష్టానం పెద్దలు టిపిసిసి ఉపాధ్యక్షురాలుగా, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి బాధ్యతలను అప్పగించిందని ఈ పదవులను బాధ్యతతో నిర్వర్తిస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పని చేయాలని, పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు కనక ప్రతిభ, మెస్రం భూపత్, నాయకులు మెస్రం అంబాజీ రావు, లింగు, కృష్ణ, సింధు,అజ్జు పాల్గొన్నారు.



## ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ

**ముథోల్, జూలై 12 (ప్రభాత సమాచారం)** తానూర్ మండలంలోని బోసి బీసీ సంక్షేమ హాస్టల్ ప్రహరి గోడ నిర్మాణానికి శనివారం ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదరణ శంకుస్థాపన చేశారు. ప్రహార గూడ నిర్మాణానికి ప్రభుత్వ పరంగా నిధులు మంజూరు చేయడం జరిగిందని పనులు సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్, సంక్షేమ శాఖ హాస్టల్ వార్డెన్ కవిత సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఉదయ్ పూర్ ఫైల్స్ న్యాయస్థానం తీర్పు సరైనదే'



**నిర్మల్, జూలై 12 (ప్రభాత సమాచారం)** ఇస్లాం మతాన్ని, ప్రవక్తలను టార్గెట్ చేస్తూ నిర్మించిన ఉదయపూర్ ఫైల్స్ సినిమాపై ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు ముఫ్తీ ఫైసల్ ఖాస్మీ శనివారం పేర్కొన్నారు. ఇప్పటికే నిర్మల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించామన్నారు. జమాతే ఉల్మాయే హింద్ సినిమా నిర్మాణ విషయమై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా సినిమాను నిషేధిస్తూ ఇచ్చిన తీర్పు అభినందనీయమన్నారు. సినిమా నిర్మాణదారులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

## అనిల్ కుమార్ యాదవ్‌కు స్వాగతం

**జైనూర్, జూలై 12 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి.. ఎంపీ రాజ్యసభ సభ్యుడు మందాడి అనిల్ కుమార్ యాదవ్ గారికి జైనూర్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. శనివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కుమరం భీం జిల్లా కేంద్రంలో నిర్వహించతలపెట్టిన పార్టీ సంస్థ గత పునర్నిర్మాణం సమావేశానికి వెళ్తూ మార్గమధ్య లో జైనూర్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో కరచాలనం చేసి యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్ గారు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆత్రం సుగుణ, పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముఖీద్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కనక ప్రతిభ, రాథోడ్ రాందాస్,మెస్రం భూపతి, కాంగ్రెస్ నాయకులు అజ్జు లాల వాసీమ్ మెస్రం అంబాజీ, లింగు, దత్తు, హైదర్, తుమ్రం కొటేష్,ఆత్రం యాదవ్ రావు, కృష్ణ, సాయం ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా కాంగ్రెస్ పదవి కోసం
## టీ పీసీసీ నేత నాతరి స్వామి దరఖాస్తు

**బెల్లంపల్లి, జూలై 12 (ప్రభాత సమాచారం)** టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం శనివారం దరఖాస్తు చేసుకున్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, అబ్జర్వర్ రహీం ఉషన్ ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవి కోసం టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి అనిల్ కుమార్ యాదవ్, పరిశీలకుడు రహీమ్ హుస్సేన్ కి దరఖాస్తును అందజేశారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ పై హర్షం
## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**బోథ్, జూలై 12 (ప్రభాత సమాచారం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి మండలి బీసీలకు 42% విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ తీసుకువస్తామని తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. శనివారం బోథ్ నియోజకవర్గ కేంద్రంలో టపాసులు కాల్చి స్వీట్లు తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్, ఎన్నికల హామీ ప్రకారం దేశ పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచన మేరకు జనాభా దామాషా ప్రకారం ఎవరు ఎంత శాతం ఉంటే వారికి అంత శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తదితరులు పాల్గొన్నారు.






## పురుగుల మందు డబ్బాతో
# తహశీల్దార్ కార్యాలయంలో హల్చల్

**జన్నారం, జూలై 12 (ప్రభాత సమాచారం)**
తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి పురుగుల మందు తాగి చనిపోతానని బెదిరించి, విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు జన్నారం ఎస్సై గొల్లపెల్లి అనూష తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పట్టా మార్పిడి విషయంలో గిఫ్ట్ డీడ్ 25500506049 డాక్యుమెంట్ నంబర్ 472/2025 ప్రకారం రోటిగూడ గ్రామానికి చెందిన కయ్యం మల్లయ్య తన కోడలు పేర మీద పట్టా చేయాలని తహశీల్దార్ కు దరఖాస్తు చేసుకున్నాడు. అయితే, మల్లయ్య చిన్న కుమారుడు కయ్యం రామన్న తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి 'పట్టా ఎలా మార్పిడి చేస్తావు ?' అంటూ తహశీల్దార్ ను ప్రశ్నిస్తూ విధులకు ఆటంకం కలిగించాడు. అనంతరం క్రిమిసంహారక మందు తాగి చనిపోతానని బ్లాక్‌మెయిల్ చేశాడు. జన్నారం తహశీల్దార్ రాజమనోహర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కయ్యం రామన్న పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గొల్లపెల్లి అనూష తెలిపారు.

## ఎన్నికల నిర్వహణలో
# బిఎల్ఓలదే కీలకపాత్ర




**జన్నారం, జూలై 12 (ప్రభాత సమాచారం)**
ఏ ఎన్నికలైనా సరే వాటి నిర్వహణలో బిఎల్వో లదే కీలక పాత్ర అని మాస్టర్ ట్రైనర్ జగన్ జన్నారం తహశీల్దార్ రాజమనోహర్ రెడ్డి తెలిపారు. శనివారం మండలకేంద్రంలోని రైతువేదికలో ఖానాపూర్ నియోజకవర్గ జన్నారం మండల బిఎల్ఓ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగంలో పొందుపర్చిన నిబంధనల ప్రకారం బీఎల్వోలు నడుచుకోవాలన్నారు. బిఎల్వోలు నిర్వహించే కర్తవ్యాల పైనే ఎలక్షన్లు ఆధారపడి ఉంటాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్రావు, ఆర్ ఐ జాడి గంగ రాజా, టెక్నికల్ అధికారి రఘు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన బిఎల్వోలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# పాఠశాలకు బీరువా వితరణ

**జన్నారం, జూలై 12 (ప్రభాత సమాచారం)**
తపాలపూర్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయినిగా పని చేసి, బదిలీపై వెళ్లిన వజ్రమాల అదే పాఠశాలకు బీరువా బహుమతిగా అందజేశారు. సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్, ఉపాధ్యాయులు ఆమెను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో ఆటల అనంతరం స్పోర్ట్స్ మెటీరియల్ ను, రికార్డ్సను భద్రపరచడానికి బీరువ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శరిష్మా, తిరుపతి, చంద్రిక, రాజేందర్,గోపాల్, రామారావు, శ్రీనివాస్, సాయన్న, తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ భవన్‌లో ప్రజల అర్జీలను స్వీకరించిన
# ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్





**ఉట్నూర్, జూలై 12 (ప్రభాత సమాచారం)**
హైదరాబాదులోని గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు అందుబాటులో ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో భాగంగా శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి, ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను, సమస్యలను త్వరగా పరిష్కరించేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. పే దల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొ న్నారు. సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీపీఐ సీనియర్ నేత బాశెట్టి గంగారాంకు నివాళులు

**బెల్లంపల్లి, జూలై 12 (ప్రభాత సమాచారం)**
సీపీఐ దివంగత బాశెట్టి గంగారం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ, ఏఐటీయూసీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సీపీఐ ఆఫీసులో శనివారం భాశెట్టి గంగారం 19 వ వర్ధంతిని నిర్వహించారు. సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ అధ్యక్షతన బాశెట్టి గంగారాం 19వ వర్ధంతి నిర్వహించారు. సిపిఐ పార్టీ జిల్లా ప్రతినిధి చిప్ప నరసయ్య, ఏఐటియూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ బాశెట్టి గంగారం చిత్రపటానికి కార్యకర్తలతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిప్ప నరసయ్య మాట్లాడుతూ... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కీలకమైన భూమిక గంగారం పోషించారన్నారు. గిరిజన ఆదివాసీ, గోండు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజానీకానికి ఆరాధ్య దైవం విప్లవయోధుడు కొమరం భీమ్ ను పోలీసులకు పట్టిచ్చిన విప్లవ ద్రోహి మడావి కుద్దు ను ఆనాటి భారత కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం మేరకు గెరిల్లా దళం కమాండర్ గంగారం శిక్షించిందని పేర్కొన్నారు. బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి




దాగం మల్లేష్ మాట్లాడుతూ 1962 నుండి 1965 వరకు ఎమ్మెల్సీగా గంగారం విశేషమైన సేవలందించారని గుర్తు చేశారు. బెల్లంపల్లి డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ గా బెల్లంపల్లి ప్రజలకి ఎనలేని సేవ చేశారని తెలిపారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ మాట్లాడుతూ పోశెట్టి మరణాంతరం జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో గంగారం ఘన విజయం సాధించి ఆసిఫాబాద్ ప్రెసిడెంట్ పదవి చేపట్టారన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్‌గా సింగరేణి కార్మికులకు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు.



## వ్యవసాయ కూలీ
# కుటుంబానికి అండగా ఉంటాం
## డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి

**తాంసి, జూలై 12 (ప్రభాత సమాచారం)**
గ్రామీణ ప్రాంతాల శ్రామికులు, రైతు కూలీలకు అండగా నిలబడుతామని ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. తాంసి మండలం లింగుగూడకు చెందిన వ్యవసాయ కూలీ బర్కత్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వ్యవసాయ రైతు కూలీ కుటుంబాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ సందర్భంగా బర్కత్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసహాయం అందజేశారు. మాజీ ఎంపీపీ సురకుంటి మంజుల శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్, మాజీ సర్పంచ్ గజానన్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాయకత్వంపై అవగాహన

**జన్నారం, జూలై 12 (ప్రభాత సమాచారం)**
ప్రతి నాయకుడు నైతిక విలువలను కలిగి ఉండాలని జన్నారం ఎస్టిఓ రామ్మోహన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్లేట్ ప్రయివేటు పాఠశాలలో విద్యార్థులకు స్ఫూర్తిదాయక నాయకత్వం అనే అంశంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పౌరాణిక స్థాయిలో నిర్వహించిన ఇన్వెస్టిచర్ సెరిమనీ విద్యార్థుల్లో నాయకత్వ చైతన్యానికి నూతన దిక్సూచిగా నిలుస్తుంది అన్నారు. స్లేట్ స్కూల్ విద్య, నైతికత, సామాజిక బాధ్యతలను సమన్వయపరిచే వేదికగా మారిందన్నారు. "నాయకుడు నైతిక విలువలు కలిగి ఉండాలి. మాతృభాషపై పట్టు సాధించడం ద్వారా ఇతర విషయాలపై పట్టు పెరుగుతుందన్నారు. భవిష్యత్ నాయకులు భాషా గౌరవం, సామాజిక బాధ్యతను అలవరచుకోవాలన్నారు. అనంతరం ఎస్సై గొల్లపల్లి అనూష మాట్లాడుతూ .. "ఈ యువతే రేపటి నాయకులు. మీ ఆత్మవిశ్వాసమే మీ విజయానికి మూలం. నాయకత్వం అనేది పదవిని ధరించడమే కాదు, బాధ్యతను సజీవంగా నెరవేర్చడమే నిజమైన ఘనత" అంటూ విద్యార్థులను ఉత్తమ మార్గంలో నడిపేలా ఉద్వేగభరితంగా చాటి చెప్పారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ డా. ఎ.




శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. "స్కూల్ లక్ష్యం పాఠ్య విజ్ఞానాన్ని మించి, సమాజానికి సేవ చేసే బాధ్యతాయుత నాయకులను తీర్చిదిద్దడమే. నేడు నియమితులైన విద్యార్థులంతా క్రమశిక్షణ, సేవా దృక్పథంతో, నైతికతను ఆశ్రయంగా చేసుకొని నడవాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్లేట్ గ్రూప్ ఆఫ్ ఫౌండర్ ఏనుగు సుభాష్ రెడ్డి, స్లేట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి షిరిన్ ఖాన్ స్లేట్ ఎక్స్ లెన్స్ ప్రిన్సిపాల్ శ్యామ్‌లాల్ , స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ ఏ.రజిత రెడ్డి, కృష్ణ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో ఖాళీగా ఉన్న పోస్టుల
# భర్తీలో దళారులను నమ్మి మోసపోవద్దు

**తాండూర్, జూలై 12 (ప్రభాత సమాచారం)**
తాండూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీలో అభ్యర్థులు దళారులను నమ్మి మోసపోవద్దని ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సల్వాజి మహేందర్ రావు సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులకు అభ్యర్థుల నుంచి పోటీ ఎక్కువగా ఉండడంతో అభ్యర్థుల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని ఇప్పటికే కొందరు దళారులు అభ్యర్థుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అధికారులు పెద్ద నాయకులతో మాట్లాడి ఉద్యోగం వచ్చేటట్టు చేస్తానని మాయమాటలు చెబుతూ వాళ్లను ప్రలోభాల గురిచేస్తున్నారన్నారు. ఆశావహులు వారి మాటలు నమ్మి డబ్బులు సమర్పించుకుంటున్నార న్నారు. మెరిట్ ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. ఇప్పటికే మెరిట్ జాబితాను అధికారులు ప్రదర్శించారన్నారు.



ప్రభాత సమాచారం స్పెషల్ స్టోరీ




## వాటర్ రిలేటెడ్ డిసీజెస్..

సీజన్ మారినప్పుడు మన బాడీలోని తెల్ల రక్తకణాలతోపాటు ఇమ్యునో గ్లోబిలిన్స్ బలహీన పడతాయి. దీని వల్ల ఇమ్యూనిటీ పవర్ కూడా సహజంగానే తగ్గిపోతుంది. వ్యాధులు తొందరగా వ్యాపిస్తాయి. ఈ సీజన్‌లో మొదట వర్షాలు పడ్డప్పుడు భూమిలోపలి బ్యాక్టీరియాలు బయటకు వస్తాయి. ఇవి నీళ్లలో కలవగానే యాక్టివ్ అవుతాయి. అందుకే కాచి, చల్లార్చిన తర్వాతే నీళ్లు తాగాలి. ఈ కొలి, సాల్మొనెల్లా అనే బ్యాక్టీరియా నీరు, ఆహారంలో కలిసినప్పుడు అతిసార, డయేరియా వంటి వ్యాధులు వస్తాయి. గాలిలో తేమ ఎక్కువగా ఉండటం, వర్షంలో తడవడం వల్ల జలుబుతో పాటు వైరల్ ఫీవర్ కూడా అటాక్ అయ్యే చాన్స్ ఉంది.

# పిల్లలూ వర్షాకాలంలో..

# బీ కేర్‌ఫుల్!

### పేరెంట్స్ తెలుసుకోవాల్సిన ముఖ్యమైన టిప్స్





- పిల్లలు, ఓల్డ్ ఏజ్ వారికి ఇమ్యూనిటీ తగ్గే చాన్స్
- కాచి చల్లార్చిన నీళ్లనే తాగాలి
- వేడి వేడి ఫుడ్ తీసుకుంటేనే మంచిది
- రోగనిరోధక శక్తిని పెంచే పోషకాహారం బెటర్..
- ఇంట్లోకి దోమలు రాకుండా చూసుకోవాలి

-ప్రభాత సమాచారం, న్యూస్ డెస్క్

వర్షాకాలం వచ్చిందంటే ప్రకృతి ఆహ్లాదంగా మారుతుంది. కానీ ఆ వర్షాలతో పాటు కొన్ని ఆరోగ్య సవాళ్లను కూడా ఎదుర్కోవలసి ఉంటుంది. ముఖ్యంగా పిల్లలు ఈ సీజన్‌లో వివిధ వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. వెదర్ కూల్ అయ్యింది కదా అని ఇష్టమున్నట్టు ఏవి పడితే అవి తింటే హెల్త్ దెబ్బతింటుంది. సీజనల్ వ్యాధులు ఉన్నాయన్నది మాత్రం మరిచిపోకూడదు. ఇప్పుడిప్పుడే వర్షాలు మొదలవుతున్నాయి. ఇక పూర్తిస్థాయి వానాకాలం వస్తే మురుగు కాలువలు పొంగిపొర్లుతాయి. చెత్తా చెదారాలు పేరుకుపోయి నీళ్లు కలుషితం అవుతాయి. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాలతో చెలగాటం ఆడినట్టే. ఎందుకంటే, వర్షా కాలంలో గాలిలో తేమ పెరగడం, కలుషితమైన నీరు, దోమల బెడద వంటివి అంటువ్యాధులకు కారణమవుతాయి. పిల్లల రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది కాబట్టి, తల్లిదండ్రులు మరింత శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. అందువల్ల ఈసీజన్‌లో పిల్లల ఆరోగ్యంగా ఉంచడానికి పాటించాల్సిన కొన్ని ముఖ్య చిట్కాలు తెలుసుకుందాం.



## ఇలా చేస్తే మంచిది..

- చేతులను సబ్బుతో కానీ, హ్యాండ్ వాష్‌తో కాని క్లీన్‌గా కడుక్కోవాలి. వేడి ఆహార పదార్థాలను మాత్రమే తినాలి. ఇంటి చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి.
- క్లోరినేషన్ చేసిన లేదా కాచి వడబోసిన నీటినే తాగాలి. అట్లానే నీళ్ల మీద మూత పెట్టడం మరిచిపోవద్దు. మంచినీళ్లు ఉంచిన చోట స్నానం చేయడం, బట్టలు ఉతకడం వంటివి మంచిది కాదు.
- కాయగూరలు, పండ్లను కడగాలి. సాధ్యమైనంత వరకు వండిన వెంటనే ఫుడ్ తినాలి.
- నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, ముఖ్యంగా నిల్వ ఉన్న మాంసాన్ని రాత్రిపూట తినొద్దు. ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా, దుమ్ము చేరకుండా మూతపెట్టాలి.
- ఆకు కూరల్లో లార్వాలు, పురుగుల గుడ్లు ఉండే చాన్స్ ఉంటుంది. కాబట్టి వర్షాకాలంలో పచ్చి ఆకు కూరల సలాడ్స్, సరిగా ఉడకని ఫుడ్ తినకపోవడమే మంచిది. తప్పనిసరి తినాల్సి వస్తే ఉప్పు నీటిలో కడిగడం కానీ, గోరువెచ్చని నీటిలో కడిగాకే తినాలి.

## మరింత కేర్ అవసరం..

పిల్లలు బయట ఆడుకున్న తర్వాత, భోజనం చేయడానికి ముందు, టాయిలెట్ ఉపయోగించిన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కునేలా అలవాటు చేయాలి. అదే విధంగా ప్రతీ రోజు సాన్నం చేయించాలి. ముఖ్యంగా వర్షంలో తడిచినప్పుడు వెంటనే గోరువెచ్చని నీటితో స్నానం చేయంచడం మంచింది. గోళ్లను చిన్నగా కత్తిరించాలి. వాటిలో మురికి చేరకుండా చూసుకోవాలి. పిల్లలకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగించాంలి.

## పొడి దుస్తులు..



పిల్లలు తడిగా ఉండకుండా చూసుకోవాలి. త్వరగా ఆరిపోయే, తేలికపాటి దస్తులు వేయండి. వర్షంలో తడిస్తే వెంటనే దుస్తులు మార్చాలి. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వస్తాయి. ఇంటి చుట్టూ నీరు నిలువకుండా చూసుకోవాలి. దోమతెరలు ఉపయోగించాలి. దోమలు ఇంట్లోకి రాకుండా కిటికీలకు నెట్స్ వేయాలి. చల్లటిగాలికి ఎక్కువ సేపు ఉండకూడదు. జలుబు, దగ్గు, జ్వరం రాకుండా ఎంత జాగ్రత్తగా ఉంటే పిల్లలకు అంత మంచిది.



## వ్యాయామం..

బయట వాతావరణం అనుకూలంగా లేకపోతే ఇంట్లోనే పిల్లలకు స్కిప్పింగ్, టేబుల్ టెన్నిస్ వంటి శారీరక వ్యాయామాలకు ప్రోత్సహించాలి ముఖ్యంగా పిల్లలకు తగినంత నిద్ర ఉండేలా చూసుకోవాలి. మంచి నిద్ర రోగనిరోధక శక్తికి చాలా అవసరం. విటమిన్లు అధికంగా ఉండే పండ్లు,ఆకుకూరలు ఆహారంలో చేర్చాలి. అల్లం, తులసి దాల్చిన చెక్క వంటివి రోగనిరోధక శక్తినిపెంచుతాయి. ఈ జాగ్రత్తలు పాటించడంతో వర్షాకాలంలో పిల్లలను ఆరోగ్యంగా, ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రించడంలో యువత తమ వంతు కృషి చేయాలి

## కొమురం భీమ్ ఆసిఫాబాద్ ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**దహెగాం, జూలై 12 (ప్రభాత సమాచారం)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు, దహేగాం మండలంలోని కొంచెం వెల్లి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల ప్రాంగణంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను కాగజ్ నగర్ డీఎస్పీ శ్రీ రామానుజం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ... క్రీడలతో శారీరకంగా మరియు మానసికంగా అభివృద్ధి సాధించవచ్చుని, క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల్లో స్ఫూర్తి, ఏకత్వం మరియు క్రమశిక్షణ పెంపొందుతాయని పేర్కొన్నారు. యువత తప్పుదారి పడకుండా, మంచిదారిలో ఉండేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. మాదకద్రవ్యాలను నియంత్రించేందుకు విద్యార్థులు,యువత, ప్రజలు కృషి చేయాలని అన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలను వాడినట్లు లేదా సరఫరా చేసినట్లు తెలిస్తే వెంటనే 1908 లేదా 87126 70551 నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ పోటీల్లో మండలంలోని పలు గ్రామాల నుండి మొత్తం 16 వాలీబాల్ బృందాలు పాల్గొన్నాయి. ప్రారంభ కార్యక్రమంలో కాగజ్నగర్ రూరల్ సర్కిల్ సిఐ శ్రీనివాసరావు సార్, దేహగామ్ ఎస్ఐ విక్రం, స్థానిక అధికారులు,పోలీస్ సిబ్బంది, మండలంలోని యువకులు, క్రీడాకారులు మరియు విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు.





# పోడు భూముల్లో సాగు అడ్డుకుంటే ఊరుకునేది లేదు

**నెన్నెల, జూలై 12 (ప్రభాత సమాచారం)**



దశాబ్దాల నుంచి గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో అటవీశాఖ అధికారులు సాగు పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐ కేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి హెచ్చరించారు. మండలంలోని జంగాల్‌పేట పంచాయతీ పరిధి కొత్తగూడెం శివారు భూముల్లో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి శనివారం ఆందోళన చేపట్టారు. అటవీశాఖ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ 50 ఏళ్లుగా ఈ భూములను స్థానిక గిరిజనులు సాగు చేసుకుంటున్నారని అన్నారు. కొందరికి 1/70 చట్టం ప్రకారం పట్టాలు కూడా ఉన్నాయన్నారు. ఆ భూమిని దున్నితే కేసులు పెడతామని అటవీ శా ఖ వారు బెదిరిస్తున్నారని అన్నారు. ఎన్నికల కంటే ముందు అటవీ భూ ముల్లో సాగులో ఉన్నవారికి హక్కు పత్రాలు ఇస్తామని కాంగ్రెస్ నాయ కులు ఓట్లు దండుకొని, అధికారంలోకి వచ్చాక మాట మారుస్తున్నారని విమర్శించారు. ఆదివాసీల హక్కులను కాలరాసే జీవో నం. 49ను రద్దు చేయా లని డిమాండ్ చేశారు. భూములు దక్కేంత వరకు గిరిజనులకు అండగా పోరాడుతామన్నారు. మాజీ ఉప సర్పంచ్ చిలుకయ్య, నాయకు లు మంచాల మధునయ్య, నాగే ష్, వెంకటేష్, సాగర్, దిలీప్, క మల, దుర్గక్క, లక్ష్మి, భీమక్క పాల్గొన్నారు.



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**మంచిర్యాల, జూలై 12 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆబ్కారీ-మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి-జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనరసింహ జిల్లాలో పర్యటించనున్నందున అధికారులు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను డి.సి.పి. ఎ. భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన 11.10 గంటలకు లక్షెట్టిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారని, మధ్యాహ్నం 12 గం?లకు అధికారులు, అనధికారులతో సమావేశమై 12.10 గం?లకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి భోజనం చేస్తారని, మధ్యాహ్నం 2 గం?లకు దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ ప్రాజెక్టు (పైలెట్ ప్రాజెక్టు)కు శంఖుస్థాపన చేసి, బహిరంగ సభలో పాల్గొంటారని 3.15 గంటలకు హాజీపూర్ మండలం గుడిపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శిస్తారని తెలిపారు. సాయంత్రం 4 గం?లకు హాజీపూర్ మండలం వేంపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్ శంఖుస్థాపన చేసి ప్రజలతో మాట్లాడతారని తెలిపారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# కాంగ్రెస్ సత్తా చాటాలి

## రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్

**బెల్లంపల్లి, జూలై 12 (ప్రభాత సమాచారం)**

స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాచాటాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీపీసీసీ ఇన్‌చార్జి రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గ డ్డం వినోద్‌తో కలిసి మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుందని తెలిపారు. ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకు లందరూ కలిసి కట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చా రు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని ఎవరు కూడా నిరుత్సాహం చెందవద్దని తెలిపారు.అనంతరం మండల, జిల్లా స్థాయి కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియపై దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

**మంచిర్యాల, జూలై 12 (ప్రభాత సమాచారం)**



జిల్లాలో ఆదివారం జరగనున్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రుల పర్యటనను పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ భాస్కర్‌తో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం మంచిర్యాల నియోజక వర్గంలో పలు శంకుస్థాపనలతోపాటు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, సూపర్ స్పెసాలిటీ ఆసుపత్రి, మాతా శిశు కేంద్రాన్ని సందర్శిస్తారని తెలిపారు. పోలీసు శాఖ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలన్నారు. రోడ్లకు మరమ్మతులు చేయించాలని, మంత్రులు పర్యటించే మండలాల్లో నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా, లైట్ల నిర్వహణ చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## వైజాపూర్ గ్రామాన్ని అన్ని

# విధాలుగా అభివృద్ధి చేస్తా

**బోథ్, జూలై 12 (ప్రభాత సమాచారం)**

బోథ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ను ఆయన క్యాంప్ కార్యాలయంలో గుడిహత్నూర్ మండలంలోని వైజాపూర్ గ్రామస్తులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఆడే గజేందర్ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైజాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.



# మృత్యుంజయుడు

**ఆసిఫాబాద్, జూలై 12 (ప్రభాత సమాచారం)**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన మనోజ్ మృత్యుంజయుడిగా మారాడు. శుక్రవారం ఒక్కరోజే అతను మూడు సార్లు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు. మొదటగా ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కాడు. అయితే వి ద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఆ తర్వాత కత్తితో తనను తానే గాయపర్చుకున్నాడు. ఆపై వర్ధా నదిలో దూకాడు, కానీ మహారాష్ట్ర రాంపూర్ వద్ద తీరానికి చేరాడు. స్థానికులు అతడిని కాపాడి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అతనికి మతిస్థిమితం సరిగ్గా లేకపోవడం వల్లే ఈ ఘటనలు జరిగాయని తెలుస్తోంది. ఏది ఏమైనా, ఈ విషయం ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్రంగా వైరల్ అవుతోంది.

# బీసీ రిజర్వేషన్‌లకు పెద్దపీట

**మందమర్రి, జూలై 12 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద సంస్థాగత ఎన్నికలకు సంబంధించి నాయకులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయ న్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు ఏ ఎన్నికలు వచ్చినా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పార్టీకి అంకిత భావంతో పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ మాట్లాడు తూ పార్టీని మరింత పటిష్టం చేయడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం నాయకులు, కార్యకర్త లు కృషి చేయాలన్నారు. అనంతరం అనిల్‌కుమార్ యాదవ్‌ను నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు సొత్కు సుదర్శన్, నోముల ఉపేందర్‌గౌడ్, బండి సదానందం, రఘునాథ్‌రెడ్డి, రాజు, విజయ, లక్ష్మణ్, ఇసాక్, జావేద్‌ఖాన్, గణేష్, శ్రీనివాస్, రజనీ తదితరులు పాల్గొన్నారు.






# 'గౌర్ నాయుడు' గా శివరాజ్ కుమార్..

నేడు కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చారు. రామ్ చరణ్ 'పెద్ది' ఆయన ఫస్ట్ లుక్ విడుదల చేశారు. పెద్ద పెద్ద మీసాలు, గంభీరమైన చూపుతో శివరాజ్ కుమార్ లుక్ పవర్ ఫుల్ గా కనిపిస్తోంది. ఇందులో ఆయన 'గౌర్నాయుడు' పాత్రలో కనిపించబోతున్నారు. పోస్టర్ చూస్తుంటే సినిమాలో శివరాజ్ కుమార్ పాత్ర పవర్ ఫుల్ గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే హైదరాబాద్ లో కొన్ని భారీ యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించారు. ఇందులో ట్రైన్ స్టంట్ సీక్వెన్స్ సినిమాకే హైలైట్ గా ఉండబోతుందని సమాచారం. ఇప్పటికే విడుదలైన సినిమా పోస్టర్లు, గ్లింప్స్‌లో రామ్ చరణ్ రూరల్, రస్టిక్ లుక్ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించింది. పక్కా గ్రామీణ బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమా ఉండబోతుందని అర్థమైంది. 'గేమ్ ఛేంజర్' ఫ్లాప్ తర్వాత రామ్ చరణ్ నుంచి రాబోతున్న ఈ సినిమాపై ఫ్యాన్స్ లో అంచనాలు భారీగా ఉన్నాయి. వచ్చే ఏడాది మార్చి 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ చిత్రాన్నివృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. అలాగే బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. జగపతి బాబు, దివ్యేందు శర్మ, వంటి స్టార్ కాస్ట్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# బాయ్ ఫ్రెండ్ తో జాన్వీ కపూర్ వీడియో వైరల్!

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్, శిఖర్ పహారియా రిలేషన్ షిప్ లో ఉన్నట్లు సోషల్ మీడియాలో కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. వీరిద్దరూ తరచు పలు ఈవెంట్లకు కలిసి హాజరవడం, తిరుమల దేవస్థానాన్ని కలిసి దర్శించుకోవడం ఈ వార్తకు మరింత బలాన్ని చేకూర్చాయి. అయితే తాజాగా ఈ జంట మరోసారి కలిసి కనిపించారు. లండన్‌లో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక వింబుల్డన్ 2025 టెన్నిస్ టోర్నమెంట్ సెమీ-ఫైనల్ మ్యాచ్ చూడడానికి వెళ్లారు. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో వీరిద్దరూ స్టైలిష్‌గా కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం ఇంటర్నెట్ లో వైరల్ అవుతున్నాయి. జాన్వీ కపూర్ బ్లూ అండ్ వైట్ చెక్స్ డిజైన్ తో కూడిన ఫ్లోరల్ గౌన్ ధరించింది. శిఖర్ పహారియా కూడా జాన్వీ లుక్‌కు తగినట్లుగా బ్లూ సూట్, లోపల వైట్ షర్ట్ తో పేరింగ్ చేసి చాలా స్మార్ట్‌గా కనిపించారు. అభిమానులు కూడా వారిని చూసి "స్టైలిష్ జంట," "కపుల్ గోల్స్" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. జాన్వీ, శిఖర్ కలిసి పెద్ద ఈవెంట్‌లకు రావడం ఇదేం మొదటిసారి కాదు! వీరిద్దరూ తమ బంధాన్ని అధికారికంగా ప్రకటించినప్పటికీ.. తరచు కలిసి కనిపించడం మరింత ఊహాగానాలకు దారితీస్తోంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం జాన్వీ తెలుగులో రామ్ చరణ్ జోడీగా 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్స్‌లో విడుదల కానుంది. దీంతో పాటు హిందీలో వరుణ్ ధావన్ తో కలిసి 'సన్నీ సంస్కారి కి తులసి కుమార్' అనే రొమాంటిక్ కామెడీలో నటిస్తోంది. అలాగే సిద్దార్థ్ మల్హోత్రా జోడీగా నటించిన 'పరం సుందరి' ఈనెల 25న విడుదల కానుంది.

బాలీవుడ్ నటి నటి శ్రేయా ధన్వంతరి నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఇటీవలే విడుదలైన హాలీవుడ్ మూవీ 'సూపర్ మ్యాన్' ఇండియన్ వెర్షన్ లో 30 సెకండ్ల కిస్ సీన్ తొలగించడంపై సెన్సార్ బోర్డు పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలా చేయడం 'పూర్తి అసంబద్ధం' అని విమర్శించారు. ఈ మేరకు తన ఇన్ స్టాగ్రామ్ ఒక సుదీర్ఘ పోస్ట్ షేర్ చేసింది. "థియేటర్‌కు వెళ్లే అనుభవాన్ని ఎందుకు ఇంత దారుణంగా మారుస్తున్నారు? మనం ఏమి చూడాలనుకుంటున్నామో మనమే నిర్ణయించుకోవాలి కదా!" అని ప్రశ్నించారు. "మనం థియేటర్‌లకు వెళ్లాలని , పైరసీని ఆపాలని కోరుకుంటారు. కానీ, మీరు మాత్రం థియేటర్ అనుభవాన్ని ఇంత భయంకరంగా ఎందుకు చేస్తున్నారు? మా డబ్బు, మా సమాయంతో మేం ఏం చూడాలో మమల్నే నిర్ణయించుకోనివ్వండి. ఇదొక హాస్యాస్పదమైన చర్య! సినిమా చూడడానికి థియేటర్ ఒక ఉత్తమమైన మార్గం. కానీ సెన్సార్ బోర్డు ప్రేక్షకులను చిన్న పిల్లలుగా భావించి.. థియేటర్ అనుభూతిని పూర్తిగా ఆస్వాదించకుండా చేస్తోంది" అంటూ విమర్శించింది. పలు బాలీవుడ్ నివేదికల ప్రకారం.. 'సూపర్ మ్యాన్' సినిమాలో నటీనటులు వాడిన బూతులను తీసివెలయాని సెన్సార్ బోర్డు నిర్మాణ సంస్థకు ఆదేశించింది. అలాగే 8 సెకన్ల పాటు ఉన్న ఒక అసభ్యకరమైన చేతి సంజ్ఞ, హీరోహీరోయిన్ల మధ్య 33 సెకన్ల రొమాంటిక్ ముద్దు సీన్ ని కూడా తొలగించాలని తెలిపింది. ఇదిలా ఉంటే నటి శ్రేయ ధన్వంతరి మనోజ్ బాజ్‌పాయ్ 'ఫ్యామిలీ మ్యాన్', స్కాం వంటి వంటి వెబ్ సీరీస్ లలో నటించింది. అలాగే 'లూప్ లపేట', 'చుప్: రివెంజ్ ఆఫ్ ది ఆర్టిస్ట్', 'ముంబై డైరీస్ 26/11' సినిమాల్లో నటించింది.

# సెన్సార్ బోర్డు పై శ్రేయా ఫైర్!



# ఫాగ్ ఎఫెక్ట్ తో బిగ్ బాస్ బ్యూటీ వయ్యారాలు..

బుల్లితెర బ్యూటీ ప్రియాంక జైన్ నెట్టింట లేటెస్ట్ మరో గ్లామరస్ ఫొటో షూట్ తో అందాల విందు చేస్తోంది. బ్లూ బాడీ కాన్ ఈ ముద్దుగుమ్మ ఫోజులు ఫిదా చేస్తున్నాయి.మౌనరాగం సీరియల్ తో బుల్లితెర ప్రేక్షకులకు దగ్గరైన ప్రియాంక జైన్. తరచూ సోషల్ మీడియాలో గ్లామరస్ ఫొటోల తో అందాల ఆరబోత చేస్తుంటుంది అమ్మడు. తాజాగా బ్లూ బాడీ కాన్ గౌన్ లో నాజూకు అందాలతో నెటిజన్లను కట్టిపడేస్తున్న బ్యూటీ. ఫాగ్ ఎఫెక్ట్ తో ఫొటోలకు ఫోజులిస్తూ చూపురులను ఫిదా చేస్తోంది. బిగ్ బాస్ సీజన్ 3 లో టాప్ 5 ఫైనలిస్ట్ గా భారీ పాపులారిటీ దక్కించుకున్న బ్యూటీ. ప్రస్తుతం టీవీ షోలు, యూట్యూబ్ వీడియోలలో కనిపిస్తూ సందడి చేస్తున్న ప్రియాంక. త్వరలోనే నటుడు శివ కుమార్ ని పెళ్లి చేసుకోబోతున్న ప్రియాంక. మౌనరాగం సీరియల్ కలిసి నటించిన వీరిద్దరూ.. అదే సమయంలో ప్రేమలో పడ్డారు. ఆ తర్వాత నుంచి గతకొంతకాలంగా రిలేషన్ షిప్ ఉంటున్న ఈ జంట వచ్చే ఏడాది మూడు ముళ్ళ బంధంతో ఒకటి కాబోతున్నారు.






# రెండు రోజుల్లో బాసర మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం

## బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

### మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

త్రిశక్తులు వెలసిన పవిత్ర బాసర క్షేత్రాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం బాసరలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి, బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర చేరుకున్న మంత్రులకు త్రిబుల్ ఐటీ హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం బాసర శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులకు ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగత పలికి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి, ఘనంగా సత్కరించారు. టిటిడి ఆధ్వర్యంలో రూ.9.30 కోట్ల వ్యయంతో మరమ్మత్తులు, నిర్మించిన 100 గదుల ధార్మిక వసతి గృహాలను మంత్రులు కొండా సురేఖ, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సంయుక్తంగా ప్రారంభించారు. అలాగే రూ.3.48 కోట్లతో నిర్మించిన కార్యనిర్వాహణ అధికారి (ఈవో) కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, బాసర పుణ్యక్షేత్రాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టామని, భక్తుల అవసరాలకు అనుగుణంగా మరుగుదొడ్లు, ఇతర వసతుల కోసం రూ.40 లక్షలు, అదనంగా రూ.1 కోటి మంజూరయ్యాయని పేర్కొన్నారు. వ్యాస మహర్షి తపస్సు చేసిన ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మికతతో పాటు పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు బాసరకు వస్తున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని వివరించారు. ఈ సంవత్సరం సమ్మక్క-సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రానున్న కృష్ణా, గోదావరి పుష్కరాల కోసం పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు, భద్రతా ఏర్పాట్లకు నిధుల కేటాయింపుతో ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. త్వరలోనే ఆలయానికి రెగ్యులర్ ఈవోను, అవసరమైన సిబ్బందిని నియమించనున్నట్టు వెల్లడించారు. గోదావరి పుష్కర ఘాట్లలో ప్రమాదాలు జరగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, బాసర పుణ్యక్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతు భరోసా, సన్నబియ్యం, నియోజక వర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. విద్యా రంగంలో పురోగతికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 10వేల ప్రభుత్వ ఉపాధ్యాయులని నియమించామని వెల్లడించారు. కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని, ఉద్యోగ భద్రత, మినిమమ్ వేజెస్ అందించేలా చర్యలు చేపడతామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. విద్య, ఉపాధి, వైద్య రంగాలకు అధిక నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. బాసర ఆలయాన్ని ఆధునిక సౌకర్యాలతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మవారి దేవాలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దడం, శాస్త్రీయ వాస్తు ప్రమాణాలకు అనుగుణంగా ఆలయ నిర్మాణం జరగడం, భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాలమైన క్యూలైన్ కాంప్లెక్స్, మరిన్ని వసతి గృహాలు నిర్మించడం, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను విస్తరించడం ప్రణాళికలో భాగంగా ఉన్నాయని చెప్పారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పచ్చదనం పెంపొందింపు, పుష్కరిణి పునరుద్ధరణ, సౌర విద్యుత్ ఆధారిత విద్యుత్ వ్యవస్థ, సాంకేతికత వినియోగంతో సీసీ కెమెరాలు, డిజిటల్ డిస్ప్లేలు, ధార్మిక విద్య ప్రదర్శనలు వంటి ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, పండితులు, పురోహితుల సూచనలతో సమన్వయం చేస్తూ ఈ అభివృద్ధిని సమగ్రంగా కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అదనపు కలెక్టర్లు పైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీని అభివృద్ధి చేస్తాం

### మంత్రి కొండా సురేఖ




ముథోల్, జూలై 12 (ప్రభాత సమాచారం)

బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జీ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ)ని మరింత అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం ఆమె బాసర పర్యటన సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధిపై ఆర్జీయూకేటీలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. బాసర ఐఐఐటీలో విద్యార్థులకు ఉత్తమ వసతులు, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన విద్యా విధానాలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. దేశంలోని ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు ఈ యూనివర్సిటీ ప్రతిష్ఠను పెంచుతున్నారని తెలిపారు. యూనివర్సిటీలో ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, బోధన, బోధనేతర అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. త్వరలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ.3.20 లక్షల వ్యయంతో 'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్' ప్రారంభం కానుందని పేర్కొన్నారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నాగేశ్, ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్జీయూకేటీ ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## ఆలయంలోనే నిరాహార దీక్షకు దిగుతా

### ఎమ్మెల్యే సంచలన నిర్ణయం..

బీజేపీ ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సంచలన ప్రకటన చేశారు. బాసర ఆలయాన్ని అభివృద్ధి చేయకపోతే ఆలయంలోనే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన జరిగిన బాసర ఆలయ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే రామారావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని మంత్రి సమక్షంలోనే అధికారులను నిలదీశారు. ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని, తానూ బిచ్చం ఎత్తుకొని అయినా వచ్చిన డబ్బులతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. దసరాలోపు ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేయకపోతే నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఎన్నోసార్లు రాష్ట్ర సచివాలయంలో మంత్రులకు అభివృద్ధి పై వినతిపత్రాలు అందజేశామని ఇక తమకు ఓపిక లేదని తేల్చి చెప్పారు. దసరాలోపు అభివృద్ధి పనులు మొదలు కాకపోతే అడుక్కోనయినా బాసర ఆలయ అభివృద్ధిని మొదలు పెడతామని తెలిపారు. ప్రభుత్వం నిధులు సమకూర్చకపోతే ఎందరో దాతలు ఉన్నారని కనీసం వాళ్ళకైన అవకాశం కల్పించాలని కోరారు. బాసర ఆలయ అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించకపోతే నిరహార దీక్షకైన సిద్ధమని ఈ సందర్భంగా మంత్రికి తెలిపారు.

# నేడు దుర్గాదేవి (క్వారీ) జాతర

**హాజీపూర్, జూలై 12 (ప్రభాత సమాచారం)**

హాజీపూర్ మండలం ర్యాలీగఢ్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని దుర్గాదేవి (క్వారీ) జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఆదివారం జరుగనున్న ఈ జాతరకు ఆలయ కమిటీ ఏర్పాట్లను పూర్తిచేసింది. ప్రతి అషాఢ మాసంలో క్వారీలోని దుర్గాదేవి ఆలయ వారికోత్సవం నిర్వహించడం అనవయితీగా వస్తున్నది. ఆలయ కమిటీ శనివారం రాత్రి నుంచి భజన కార్యక్రమాలను ప్రారంభించనుంది. ప్రకృతి ఒడిలో కొలువైన దుర్గమ్మ తల్లి భక్తులకు అమ్మవారిగా దర్శమిస్తూ, భక్తుల మొక్కులను అందుకుంటుంది. భక్తుల కోసం మంచిర్యాల బస్టాండ్ నుంచి జాతర వరకు ఆదివారం ఉదయం నుంచి ఆర్టీసీ బస్సులను నడుపనున్నారు.



**జాతర ప్రాముఖ్యత..**

మంచిర్యాలలోని ఎంసీసీ సిమెంట్ కంపెనీకి సిమెంటు రాయి హాజీపూర్ మండలంలోని గఢ్‌పూర్ గ్రామ పంచాయతి పరిధిలోని గుట్టల్లో లభిస్తుంది. సిమెంట్ రాయిని తీసే సమయంలో తరచుగా ప్రమాదాలు జరగడంతోపాటు ప్రాణనష్టం జరుగుతుండేది. దీన్ని నివారించేందుకు ప్రతి ఏడాది అక్కడ ప్రత్యేక పూజలను నిర్వహిచాలని కంపెనీ యాజమాన్యానికి పూజారులు తెలిపారు. దీంతో అక్కడ ముందుగా మైసమ్మ విగ్రహం, దుర్గామాత విగ్రహం ఏర్పాటు చేసి పూజలు చేయడం మొదలు పెట్టారు. ప్రతి ఏటా జూలై, ఆగస్టు నెలల్లో వచ్చే ఆషాఢంలో జాతరను

## భారీగా తరలి రానున్న భక్తులు

నిర్వహిస్తుంటారు.

**ఆకట్టుకోనున్న జంగల్ సఫారి..**

ఎంసీసీ క్వారీలో అటవీ శాఖ అధికారులు జంగల్ సఫారీని ఏర్పాటు చేశారు. ఇందులో నీటి కుంటలు, మాంచెలు, వ్యూపాయింట్‌తో పాటు గడ్డి ప్లాంటలను ఏర్పాటు చేశారు. దీంతో పర్యాటకులు అడవి జంతువులను నేరుగా చూసేందుకు వీలుంటుంది.



# భారీ బ్లాక్ మెయిలింగ్ దందా గుట్టు రట్టు

- పశువుల రవాణాలో బ్లాక్ మెయిలింగ్ దందా
- 11 మందిపై కేసు నమోదు, నలుగురి అరెస్ట్,
- కీలక నిందితులు పరారీ...
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్






**నేరడిగొండ, జూలై 12 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల గుండా కొనసాగే జాతీయ రహదారి 44 ద్వారా అక్రమంగా తరలిస్తున్న పశువుల వాహనాల వద్ద బ్లాక్‌మెయిలింగ్ ద్వారా లక్షల రూపాయలు వసూలు చేస్తున్న భారీ కుంభకోణాన్ని జిల్లా పోలీసులు బట్టబయలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ వివరాలు తెలియజేస్తూ, నేరడిగొండ పోలీస్ స్టేషన్‌లో మొత్తం 11 మందిపై కేసు నమోదు చేసి, నలుగురిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వీరు ప్రధానంగా పశువుల అక్రమ రవాణాను ఆదిలాబాద్ గుండా ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు ముఠా ఏర్పాటుచేసి, వాహనాలను తనిఖీ చేస్తూ వాహన యజమానులు, డ్రైవర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తుండటంతో పాటు, డబ్బులు ఇవ్వనివారిపై దాడులు చేయడం లేదా పోలీసులకు ఫిర్యాదులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ అక్రమ దందాను ముఠా సభ్యులు వ్యాపారంలా నిర్వహిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా ఈ ముఠాలో మహారాష్ట్ర యావత్మాల్ జిల్లా కానిస్టేబుల్ సందీప్ అనే వ్యక్తి కీలక పాత్ర పోషిస్తున్నాడని తెలిపారు. అలాగే ఆదిలాబాద్ జిల్లాకు చెందిన రౌడీషీటర్ రోహిత్ షిండే జిల్లాలో కీలకంగా వ్యవహరిస్తూ, అక్రమ రవాణా చేసే వారిపై బెదిరింపులు చేయడం, అలాగే ముందే కుమ్మక్కయిన వారిని అడ్డుకోకుండా మామూలు వసూలు చేయడం చేస్తున్నారని వెల్లడించారు. వీరికి సహకరించిన నలుగురు ముఠా సభ్యులను ఈరోజు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. ముఠా సభ్యుల వివరాలు: నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన చేతన్ సింగ్, అన్వేష్‌బీ ఆదిలాబాద్‌కు చెందిన మజార్‌బీ ఇచ్చోడాకు చెందిన ఆనంద్. మొత్తం 11 మందిపై నేరడిగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. చట్ట వ్యతిరేకంగా దందాలకు పాల్పడి బెదిరింపులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులు ఎవరైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించాలన్నారు. వారికి న్యాయం చేస్తానని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హామీ ఇచ్చారు.

**ఒకరు కానిస్టేబుల్.. మరో ఇద్దరు పోలీస్ వాహనాల డ్రైవర్లు..**

అక్రమంగా పశువులు తరలిస్తున్న వాహనాలను ఆపి డబ్బు వసూలు చేసే ముఠాలో ప్రధాన పాత్ర పోషించింది ఒక కానిస్టేబుల్ కాగా, మరో ఇద్దరు పోలీస్ వాహనాల డ్రైవర్లుగా గతంలో పనిచేసిన వ్యక్తులు ఉన్నారు. తమకు ఉన్న పరిచయాలతో ఈ అక్రమ దందాకు తెరలేపినట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌లో ఇచ్చోడా సీఐ బండారి రాజు, నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



## కాంగ్రెస్ పార్టీ జెండా

# మోసిన వారికే పదవులు

### రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి అనిల్‌కుమార్ యాదవ్

**ఆసిఫాబాద్, జూలై 12 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికే పదవులు వస్తాయని రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జెండా మోసిన ప్రతి ఒక్కరికీ జిల్లా కమిటీలో అవకాశం వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. ఈ రిజర్వేషన్లను బీసీ నాయకులు వినియోగించుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో డి లిమిటేషన్ ప్రక్రియ ద్వారా నియోజక వర్గాల సంఖ్య కూడా రాష్ట్రంలో 151కి పెరుగుతుందన్నారు. దీనిలో బీసీలతో పాటు మహిళలకు కూడా పెద్ద ఎత్తున అవకాశాలు వస్తాయన్నారు. గతంలో అధికారులంలో లేనప్పుడు నాయకుల, కార్యకర్తల పరిస్థితి ఎలా ఉండే అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలోకి నాయకులు రావడం సహజమని గుర్తు చేశారు. పార్టీ బాగుంటేనే నాయకులు బాగుంటా రని ఆ దిశగా పని చేయాలన్నారు. అధికారంలో లేనప్పుడు సమస్యలపై పోరాటం చేశామని, వాటిని పరిష్కరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలువాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు ఎవరిని సంప్రదించాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అంతకు ముందు టీపీసీసీ జనరల్ సెక్రెటరీ రమేశ్‌బాబు మాట్లాడుతూ అన్ని మతాలు, కులాలు వర్గాలకు సమన్యాయం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. కుటుంబాల్లో తగాదలు రావడం ఎలాగో పార్టీలో కూడా అలాగేనని వాటిని సర్దుకుంటూ పోవాలని నాయకులకు సూచించారు. ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ జిల్లాకు ప్రనాధారమైన ప్రాణహిత నదిపై కౌటాల మండలం తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి అడుగులు పడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు పక్కన పెట్టిన గత ప్రభుత్వం కాళేశ్వరం కట్టి దాన్ని కూలేశ్వరంగా మార్చిందని అన్నారు. డ్రోన్లతో ప్రాజెక్టును చూపి ప్రజలను మభ్య పెట్టిందని, డబుల్ బెడ్ రూం పేరుతో రంగుల స్వప్నం చూపించిందని ఆరోపించారు. తన పుట్టిన ఊరే బెజ్జూరు అని అత్తగారి ఊరు దహెగాం అని చెబుతూ అభివృద్ధిని మరిచారని ప్రస్తుత ఎమ్మెల్యేను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో నిర్లక్ష్యం చేసిన దిందా వాగుపై బ్రిడ్జి మంజూరు అయిందని, వర్షాకాలం పూర్తయిన రువాత నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ 75 సంవత్సరాలు బీసీ రిజర్వేషన్ కల నెరవేర్చిన గొప్ప పార్టీ కాంగ్రెస్ అని కితాబిచ్చారు. నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్ మాట్లాడుతూ కొంత మంది కుట్రలు చేసి తన ఓటమికి కారణమయ్యారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో తన వర్గీయులకు టికెట్లు కేటాయించాలని వారిని గెలపించుకుంటానని తెలిపారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తున్నందున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ తిరుపతి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, నాయకులు రమేశ్, నరేష్‌జాదవ్, గణపతి, విశ్వనాథ్, సదయ్య, శ్యాం, సుగుణక్క, బాలేష్‌గౌడ్, అనీల్‌గౌడ్, మల్లన్న, మునీర్, రామయ్య, వసంతరావు, చరణ్ తదితరులు పాల్గొన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్ ఫొటో లేక పోవడంతో ఆయన వర్గానికి చెందిన నాయకులు మండిపడ్డారు. జిల్లా ఇన్‌చార్జి రమేశ్‌బాబు ఎదుట నిరసన వ్యక్తం చేయడానికి ప్రయత్నం చేయగా ఆయన వారిని వారించే ప్రయత్నం చేశారు. పెద్ద కార్యక్రమాలు చేసే సందర్భంలో చిన్న చిన్న పొరపాట్లు జరగడం సర్వసాధారమని భవిష్యత్‌లో ఇలా జరగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. అయినప్పటికీ ఫ్లెక్సీలో ఫొటో పెట్టక పోవడం తమను అవమానించడమేనని నినాదాలు చేయడంతో వారిని ఉద్దేశించి డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు మాట్లాడే సమయంలో సమాధానం చెబుతానని చెప్పడంతో కార్యకర్తలు శాంతించారు.